# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8



# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే..

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్‌కు పట్టం కట్టండి
- కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- నీలం మధు ముదిరాజ్

**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. సోమవారం పటాన్ని చెరు యోజకవర్గంలోని అశోక్ నగర్ సితార గ్రాండ్ లో పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా నీలం మధు, మెట్టు సాయి, కాట శ్రీనివాస్ గౌడ్ వారు మాట్లాడుతూ ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో

మిగతా2లో




# ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలి

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

**జిన్నారం/ పటాన్ చెరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ప్రతిఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని అప్పుడే ఆరోగ్యంగా ఉండేందుకు ఈ యొక్క క్రీడలు ఎంత దోహదపడతాయని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తెలిపారు. ఆదివారం అమీన్మ పూర్ న్సిపాలిటీ పరిధిలోని మల్లికార్జున హిల్స్ కాలనిలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం క్రికెట్ విజేతలకు నందారం నరసింహ గౌడ్ , రమేష్ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మొదటి బహుమతి పదిహేను వేలు, రెండవ బహుమతి పదివేల రూపాయల విజేతలకు వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడల్లో ఓటమి గెలుపు అనేది సహజం అని ఓటమిని చాలంగా చాలెంజింగ్ గా తీసుకొని ఇంకా ఎంతో ఉత్సాహంగా పోటీ తత్వంతో ఆడేందుకు ఓటమి ఉపయోగపడుతుందని కావున ఓటమి చెందిన సోదరులు ఆ యొక్క పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఒక మంచి వాతావరణం లో మల్లికార్జున అసోసియేషన్ కాలనీ ఆధ్వర్యంలో ఈ యొక్క క్రీడలను ఏర్పాటు చేసుకున్నందుకు ఆయన వారిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యువకులు, పాల్గొన్నారు.

### వ్యవసాయ బోరు బావులకు

# విద్యుత్ సౌకర్యం కల్పించండి..

## ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి



**ఖమ్మం, ఫిబ్రవరి24( నినాదం న్యూస్):** రఘునాథ పాలెం మండల గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు బానోతు నాగేశ్వరావు మండల గిరిజన రైతుల కోసం సోమవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి రైతుల కోరకు వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి తక్షణమే స్పందించి మాట్లాడుతూ.. గిరిజన రైతులకు సబ్సిడీ రూపంలో విద్యుత్ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యుత్ అధికారి, ఏ డి ఈ ,కి ఆదేశాలు జారీ చేశారు.



### కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు..

# భారీ బందోబస్తు

- ఉత్సవాలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి
- బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి24(నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కీసరగుట్ట బ్రహ్మోత్సావాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు బందోబస్తు విధుల్లో ఉన్న సివిల్, ట్రాఫిక్ ఇతర విభాగాల అధికారులు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల భద్రతా పరమైన పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులతో పాటు బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది యొక్క క్షేమం కూడా తమకు అంతే ముఖ్యమని, పోలీసు సిబ్బంది అనుకోని పరిస్థితుల్లో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, అంతేకాకుండా ప్రత్యేక వైద్య చికిత్స తీసుకుంటున్న సిబ్బందికి అవసరమయ్యే మందులు కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు

మిగతా2లో



## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు

# భారీ బందోబస్తు

**(మొదటిపేజీ తరువాయి..)**
సూచించారు. ఆలయ అన్ని వైపులా ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, ఐటి సెల్ ఏసీపీ నరేందర్ గౌడ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాటరాయుళ్లపై కేసు నమోదు

- ఎస్సై సాయికిశోర్ రెడ్డి



**దమ్మపేట, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్ళను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5600 రూపాయలు, మూడు ద్విచక్ర వాహనాలు ఒక టాటా ఎసి వ్యాను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇళ్ళలో కానీ, బహిరంగ ప్రదేశాల్లో పేకాట జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థులకు

# గణిత, పఠన, లికిత పోటీలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకి గణితోత్సవం, పఠనోత్సవం, లిఖితోత్సవం, అంశాల పై పోటీలు నిర్వహించి అందులో గెలుపొయిందిన విద్యార్థులకి ఎంఈఓ సునీత రాణి, సర్టిఫికెట్ మరియు ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయులు పి. రవి ప్రకాష్ రావు, రిసోర్స్ పర్సన్స్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,మరియు సి ఆర్ పి మాడుగుల హిమసాగర్ పాల్గొన్నారు.

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే..



**(మొదటిపేజీ తరువాయి..)**
అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట అంక్షారెడ్డి , ప్రధాన కార్యదర్శులు రఘురాం శివాంత్ రెడ్డి, షామిలి, పట్టభద్రులు,పటాన్చెరు నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం

**అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు**



**కొడంగల్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** జిల్లాలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా వున్నాయని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎండి. షఫీ, రామ్ చందర్, సంజీవ్, వెంకట్ రామ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి పెండింగ్‌లో పెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని, ఇండ్ల స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలన్నారు. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనట్లయితే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ స్కీమ్‌ను అమలుచేయాలన్నారు. జర్నలిస్టుల కాంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు, కార్పొరేట్ దవాఖానల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కొత్త అక్రెడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఆరోపించారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంప్యానల్‌మెంట్‌లో చేర్చాలన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఏటా అవార్డులను ప్రకటించాలన్నారు, ఈ కార్యక్రమంలో హఫీజ్. రవికుమార్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సన్నాహక సమావేశం





- పట్టభద్రుల హక్కుల కోసం డాక్టర్ వూట్కూరి

**నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం**

- మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం/ పటాన్ చెరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు రామచంద్రాపురం సితార గ్రాండ్ హెూటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వమే సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందించేందుకు డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరమన్నారు. ప్రతి పట్టభద్రుడు ఈ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుని, కాంగ్రెస్ అభ్యర్థిని విజయపథంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

## చేవెళ్ల మండల ఏపిఎం శోభ రాణి - మహిళా సంఘాలకు పౌష్టిక ఆహారం పై శిక్షణ కార్యక్రమం




**చేవెళ్ల ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని దానితోనే ఆరోగ్యానికి మేలు అని ఏపిఎం శోభారాణి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ వాష్ పైన వివోఏ, వివో, ఆరోగ్య కమిటీ సభ్యులకు మహిళ సంఘాల సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీవో శోభారాణి హాజరై మాట్లాడుతూ... మహిళలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాల న్నారు. ప్రతిరోజు ఆకుకూరలు పప్పు ధాన్యాలు గుడ్లు, పాలు పిండి పదార్థాలు పండ్లు రోజు తినే ఆహారంలో ఉండేలా చూసుకో వాలి. వెయ్యి రోజుల ప్రణాళిక గర్భవతి అయిన మొదలు రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తలు పాటించాలి. మరుగుదొడ్డికి వెళ్ళినప్పుడు, అన్నం తినే ముందు బయట నుండి ఇంటికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆరు పద్ధతులలో చేతులు కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు సిసిఓ సాగర్, అకౌంటెంట్ ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్ ఆవిష్కరణ

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాటా శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి కుమార్



**జిన్నారం/ పటాన్చె రు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ గారు కలిసి రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....రంజాన్ మాసం రావడంతో ముస్లింలు అత్యంత ప్రాముఖ్యతనిస్తారన్నారు. రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదని, మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని కాటా అన్నారు. నెల రోజుల పాటు నియమనిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే పుణ్యమాసానికి రంజాన్ ఒక ముగింపు వేడుక కాగా, ఐకమత్యంతో మెలగడం, క్రమశిక్షణ కలిగి ఉండడం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని ఆయన తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని, ప్రజలందరికీ శుభసంతోషాలు కలగాలని కాటా శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు నిరంతరం ఉండాలని, ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు.

# ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశాల తనిఖీ

## విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు - భవిష్యత్తుపై దిశా నిర్దేశాలు చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి24,(నినాదం న్యూస్):** పదవ తరగతి తరువాత ఏ దిశగా వెళ్లాలనే అంశాంపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా మార్గనిర్దేశం చేసి వారి భవిష్యత్తుకు చేయుతనందించేలా అన్ని పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మబండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి తరువాత ఏ కోర్సు తీసుకోవాలి అనే అంశం పై వారికి క్షుణ్ణంగా అర్థమయ్యేలా దిశ నిర్దేశం చేయాలని అన్ని పాఠశాలలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంచుకొని మంచి భవిష్యత్తులు ఏర్పాటు చేసుకునేలా చూడాలని కలెక్టరు తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూర్తైందా అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే %ఖీూచీ% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబును కలెక్టరు ప్రారంభించారు. ప్రతి విద్యార్థి 20 నిమిషాల నిడివితో పాఠాలు వినాలని తప్పనిసరిగా నాలుగురోజులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్యాంప్రకాష్, తహసీల్దారు స్వామి, డిఈఓ విజయ కుమారి, పాఠశాల హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారుల.

# మంద జ్యోతిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

## డి ఎస్ పి నాయకులు బొంకూరి రాజు




**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)** ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద జ్యోతి ని గెలిపించాలని జిల్లా నాయకులు బొంకూరి రాజు పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మన రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు ఒక దళిత మహిళ పోటీ చేసిన దాఖలాలు లేవు మొట్టమొదటి సారిగా ధర్మ సమాజ్ పార్టీ నుండి మన అణగారిన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభ్యర్థిగా ఉన్నత విద్యావంతురాలు మంద జ్యోతి ఎంతో ధైర్యంగా సాహసోపేతంగా అగ్రవర్ణాలకు అభిముఖంగా ఎన్నికల యుద్ధంలో బలహీన వర్గాల గొంతుకై విద్యావంతుల సమస్యలపై సింహ గర్జన చేస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత వర్గాల కోసం యుద్ధంలాంటి పోరాటం చేసి సాధించిపెట్టిన ఓటు హక్కు విలువ శక్తి ఎరిగి విద్యావంతులమైన పట్టభద్రుడు ఒకసారి ఆలోచించి సబ్బండ వర్గాల ఆత్మ అభిమానానికి ఆత్మగౌరవ పోరాటానికి నిలువెత్తు నిదర్శనమైన మన ఇంటి ఆడబిడ్డ మంద జ్యోతి సీరియల్ నెంబర్ 9 కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్టసభల్లో మన ప్రతినిధిగా పంపాలని, ముఖ్యంగా మహిళలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు మంద జ్యోతిని గెలిపించాలని అన్నారు.

## పురాతన త్రికోటేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఏసీపీ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** బుధవారం మహా శివరాత్రి వేడుకల నేపథ్యంలో కాజీపేట ఏసీపీ తిరుమల్ సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కాకతీయుల కాలంనాటి పురాతన త్రి కుటేశ్వర ఆలయాన్ని సందర్శిం చారు. ఈనెల 26న శివరాత్రి వేడుకలలో భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముత్తారంలోని పురాతన ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు. మహా శివరాత్రి రోజు ఆలయంలో జరిగే కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో 26 ఖాళీలు

### పైరవి కారులను నమ్మి మోసపోవద్దు - భీమదేవరపల్లి సిడిపిఓ స్వరూప



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మొత్తం 55 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి వీటిలో టీచర్లు, హెల్పర్లు 26 ఖాళీలు ఉన్నట్లు సిడిపిఓ స్వరూప తెలిపారు. కొత్తపల్లి తండా, గట్లనర్సింగాపూర్, ధర్మారం, భీమదేవరపల్లి, మల్లారం, మాణిక్యాపూర్, ముత్తారం, వంగరలో ఒక్కో సెంటర్, కొప్పూర్, కొత్తపల్లి రెండు సెంటర్లలో రెండు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ముల్కనూర్3, కొత్తపల్లి3, ధర్మారం, రాంనగర్, గట్లనర్సింగాపూర్, రంగయ్యపల్లి, ముత్తారం, భీమదేవరపల్లి, గోవర్ధనగిరి, లంబాడీ, ఒంటిమామిడి, రంగారెడ్డి తండాల్లో ఒక్కో హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయన్నారు. ఐసిడిఎస్ లో ఉద్యోగ నియామకాల కొరకు మంత్రి సీతక్క ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే అంటూ, ఈ ఉద్యోగ నియామకాలు ఎటువంటి పైరవీలకు తావు లేకుండా జరుగుతాయని దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని సిడిపిఓ స్వరూప తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐయిత బోయిన రాంబాబు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు .సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ పి. రాంబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టుల పైన రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతున్నాయని జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు .ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లారావు, సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు, లింగాల సాయి, నందిపాటి సైదులు ,ప్రవీణ్, భిక్షం, పుట్ట రాంబాబు , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్ బిసి) టన్నెల్లో జరిగిన ప్రమాద ఘటనలో గల్లంతైన వ్యక్తుల ఆచూకీ కోసం జరుగుతున్న సహాయక చర్యలను నల్గొండ జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,మాజి మంత్రి కుందూరు జానారెడ్డి ,సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ లతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ మాట్లాడుతూ 8 మంది బాధితులను క్షేమంగా రక్షించేందుకు శాయశక్తులా కృషి(చేస్తున్నామని తెలిపారు. వారంతా క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# పిచ్చి మొక్కలతో నిండిన క్రీడా ప్రాంగణం

**క్రీడా ప్రాంగణం మాత్రం ఉంది కానీ క్రీడలు ఉండవు - అధికారుల నిర్లక్ష్యం క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు**

**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది. ఈ క్రమంలోనే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక స్థానం కేటాయిస్తూ విద్యార్థులకు క్రీడా ప్రాంగణాలకు స్థలం ఉండేలా వారు ఆటలు ఆడుకునేలా ఏర్పాటులను చేసింది.

ఇందుకు ఉదాహరణ కోదాడ పట్టణంలోని బాయ్స్ స్కూల్. ఈ పాఠశాలలో నిత్యం సాయంత్రం సమయంలో విద్యార్థులు క్రీడలను ఆడుతూ వారి నైపుణ్యాన్ని పెంపొందించుకుని అనేకమంది జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కానీ పట్టణాలలో ఉన్న శ్రద్ధ గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో ఉపాధ్యాయులు కనబరచడం లేదు. అనంతగిరి మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. విద్యార్థులకు క్రీడలు నేర్పిస్తున్న దాఖాలలు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అధికారులు పట్టించుకోకపోవడంతో పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి.



పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా అనంతగిరి హైస్కూల్ క్రీడా ప్రాంగణం

వివరాల్లోకెళితే అనంతగిరి హై స్కూల్ భవనం శిథిలావస్థలో ఉందనుకుంటే విద్యార్థులకు కేటాయించిన క్రీడా ప్రాంగణం కూడా కంపచెట్లతో

చెత్తాచెదారంతో మరి నిండిపోయింది ఇక్కడ విద్యార్థులకు క్రీడలు ఆడించి ఎన్ని సంవత్సరాలు అయిందో అధికారుల కే తెలియాలి. విద్యార్థులకు క్రీడలు పట్ల అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులు అవకాశము ఉండి కూడా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అంతు పట్టటం లేదు. హైస్కూల్లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేని బలహీన వర్గాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ఆడుకోవడానికి ఆట స్థలం ఉన్న ఉపాధ్యాయులు

నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. దీంతో హై స్కూల్ విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణంలో పిచ్చి చెట్లను తొలగించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 24 (నినాదంన్యూస్):**
ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పిబి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాబోయే మున్సిపల్, సంస్థ గత ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 12వ వార్డు మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ బీఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయమని కూసుకుంట్ల అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నుంచి తాడూరి పరమేష్ పార్టీలో ఉంటూ ప్రజలకు నిత్యం సేవలందిస్తున్నటువంటి పరమేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి పని చేసిన వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల 12వ, వార్డులో కౌన్సిలర్ గా గెలుపొంది ప్రజలకు నిత్యం సేవలందించి, పదవీకాలం పూర్తి అయినా కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు తోర్పునూరి నరసింహ, తంగడపల్లి మాజీ సర్పంచ్ ఎం దయాకరాచారి, చిన్నం బాలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# యువత కొరకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు

**-ఎందరో మహానుభావులు పుట్టిన గడ్డ కరీంనగర్ అని..**
**- కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్ కంకణం కట్టుకుందన్నారు**
**-317 జీవో పై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టంగా ఉందని తెలిపార**
**-నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు**
**-ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** నిరుద్యోగులకు అండగా నిలిచింది... కేవలం కాంగ్రెస్ పార్టీయేనని... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని గ్రాడ్యుయేట్స్ ను కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోనుందని తెలిపారు.కరీంనగరంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఎంకు పలువురు మంత్రులు ఘనస్వాగతం పలికారు. సీఎంకు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి జ్ఞాపిక అందజేశారు. పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు శాలువాలతో సత్కరించారు. ఎందరో మహానుభావులు పుట్టిన గడ్డ కరీంనగర్ అని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కేసీఆర్ మీ అభ్యర్థి ఎవరో ప్రకటించండంటూ ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత లు స్వయంగా మీ ఓట్లు ఎవరికి వేయదలుచుకున్నారని అడిగారు. ఎమ్మెల్సీ బరిలో దింపేందుకు అభ్యర్థి దొరకలేదా... అని కేసీఆర్ ను ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదిరిందని... కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్ కంకణం కట్టుకుందన్నారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ దేనని స్పష్టం చేశారు. డీఎస్సీ, టెట్ పెట్టకుండా బీఆర్ఎశ్ నిర్లక్ష్యం చేసిందని.. 11వేల మంది టీచర్ల నియామకం చేశామన్నారు. ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు అందించింది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. మట్టిలో మానిక్యాలను వెలికి తీయాలనే సంకల్పంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. రాబోయే ఒలంపిక్స్ లో తెలంగాణా నుండి భారీగా పథకాలు రాబోతున్నాయని చెప్పారు. ఈ యూనివర్సిటీ చైర్మన్ గా ఆనంద్ మహీంద్రాను నెలకొల్పామని గుర్తుచేశారు. విప్లవాత్మకమైన మార్పులతో తెలంగాణాను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు కాంగ్రెస్ పట్టం కడుతోందని తెలిపారు. 27వ తేదీన జరుగబోయే ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని.. మంత్రి పొన్నం ప్రభాకర్ కోరా రు. ఆనాడు ప్రశ్నించే గొంతు అవసరమయ్యిందని... ఈనాడు ప్రజాస్వామ్య పాలనలో నరేందర్ రెడ్డి గెలుపు అవసరమని చెప్పారు. 317 జీవో పై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టంగా ఉందని తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి..

**-తక్కువ ఖర్చుతో నిర్మాణాలు పూర్తయ్యేలా అవగాహన కల్పించాలి**
**-హౌసింగ్ డిపార్ట్మెంట్ ఎండీ గౌతమ్**


అధికారులకు సూచనలు ఇస్తున్న పీడీ గౌతమ్

**కోదాడ/నడిగూడెం,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణాల చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మిస్తున్న మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. నడిగూడెం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులను ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలతో ఆయా మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న నమూనా ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రూ. 5 లక్షల వ్యయంతో ఇండ్ల నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ లపై లబ్దిదారులకు అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నమూనా గృహ ప్రత్యేకతలను, బిల్డింగ్ నిర్మాణాలకు అవసరమయ్యే మెటీరియల్ సరఫరా చేసే వ్యాపారస్తులతో మాట్లాడి తక్కువ ధరలకు అందించే విధంగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై తాపీ మేస్త్రీలకు శిక్షణ కల్పించాలని చెప్పారు. మండల కేంద్రంలో మోడల్ హౌస్ వివరాలను ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ ఓ సతీష్ కుమార్, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ వాసిమళ్ల సరిత, ఎంపీడీవో దాసరి సంజీవయ్య, హౌసింగ్ ఏఈ మూర్తి, ఎంపీఓ విజయ కుమారి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఆర్ డబ్లూఎస్ ఏఈ ఇర్ఫాన్, మోడల్ ఇంటి నిర్మాణ మేస్త్రీ అఫ్జల్, పంచాయతీ సెక్రటరీ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు





**కోదాడ, ఫిబ్రవరి 24 ( నినాదం న్యూస్):** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25,26,27 తేదీలలో కోదాడ నుండి మేళ్లచెరువు కు 20బస్సులు, హుజూర్ నగర్ నుండి మేళ్ల చెరువు కు 10 బస్సులు తిరగనున్నట్లు తెలిపారు. ప్రతీ 10ని. లకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందన్నారు.మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చు అన్నారు వివరాలకు 9959226302, 7780433533 కు సంప్రదించవలసిందిగా కోరారు.
అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు ఛార్జీల తగ్గింపు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించినట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్లకు రూ.11, ఎక్స్ ప్రెస్ రూ.7రూ, డీలక్స్ రూ.8, సూపర్ లగ్జరీకి రూ.6 మేర తగ్గించినట్లు తెలిపారు. శబరిమలకు, శుభ ముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను తీసుకొని క్షేమంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే బెదిరింపు.. సీఎం సభకు టీచర్లు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా)లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కు సీఎం రేవంత్ రెడ్డి రావడంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాఠశాల, కళాశాల యజమాలను బెదిరించి టీచర్లను సభకు తీసుకువచ్చారని భాజపా మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పర్యటన సందర్భంగా ప్రైవేట్ పాఠశాలకు మరియు కళాశాలలకు సెలవు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రైవేట్ కళాశాలలు మరియు పాఠశాల యజమానులను బెదిరించి ముఖ్యమంత్రి సభకు కళాశాలలు మూసేసి ఉపాధ్యాయులను మరియు లెక్చరర్లకు తీసుకొని రమ్మనడం ఏంటి అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ పై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ను కోరుతున్నామని అన్నారు.

## ఎమ్మెల్సీగా గెలిపించండి



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ తో కలిసి సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె-7, ఆర్కే- న్యూ టెక్ గనుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆదాయ పన్ను మినహాయింపు స్లాబ్ ను 12 లక్షల రూపాయల వరకు పెంచడంతో సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను విషయంలో ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు...

### ఇద్దరికీ తీవ్ర గాయాలు



**కోదాడ/చిలుకూరు, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సు ను కారు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన చిలుకూరు మండల పరిధిలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కోదాడ నుంచి హుజూర్ నగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు... హుజూర్ నగర్ నుంచి కోదాడకు వస్తున్న కారు చిలుకూరులోని ఓ ప్రైవేటు కళాశాల వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.వారిని కోదాడ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అయితే లింగరాజు, సైదులు వీరిద్దరూ కోదాడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. కాగా లింగరాజు అనే వ్యక్తికి ఒక చేయి, రెండు కాళ్లు విరగడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# బాల కోటేశ్వర స్వామి జాతరకు ఏర్పాట్లు పూర్తి

**-శివపార్వతుల కళ్యాణ మహోత్సవంకు తరలిరానున్న భక్తజనం..**
**-ఈ నెల 26 నుంచి మార్చి 02వ తారీకు వరకు జరగనున్న జాతర..**
**-ఐదు రోజుల జాతరకు వేలాదిగా తరలి రానున్న భక్తులు**
**-జక్కేపల్లి-వల్లాపురం-చనుల్లి గ్రామ శివారులో స్వయంభుగా వెలిసిన బాల కోటేశ్వర స్వామి**



**కోదాడ ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మేళ్లచెరువు జాతర తర్వాత కోదాడ నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి జాతర...బాల కోటేశ్వర స్వామి జాతర...సూర్యాపేట-ఖమ్మం జిల్లాల నడుమ జక్కేపల్లి - వల్లాపురం - చనుపల్లి గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన బాల కోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఐదు రోజులు అంగరంగ వైభవంగా కన్నుల పండగ జరగనుంది. కళ్యాణ మహోత్సవం ఈనెల 26, 27,28 మార్చి 1,2 తేదీలలో ఊరేగింపులతో, రుద్రాభిషేకాలతోటి, నిర్వహించుకొనే ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు అధికంగా తరలివస్తారు. 26వ తారీఖున తెల్లవారుజామున 2:00 నుండి అభిషేకములు రాత్రి 10 గంటలకు శ్రీ బాల కోటేశ్వర స్వామి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, 27వ తారీఖున ఉదయం 6 గంటలకు అభిషేకం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఊరేగింపు జక్కపల్లిలో, 28వ తారీకు 6 గంటలకు అభిషేకం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యము సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఊరేగింపు వల్లపురం లో, మార్చి ఒకటవ తారీఖున ఆరు గంటలకు అభిషేకం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యం సాయంత్రం ఐదు గంటలకు ఊరేగింపు చనుపల్లి లో, రెండవ తారీఖున ఉదయం 10:30కు వసంతసేవ మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సూర్యాపేట ,ఖమ్మం ,వరంగల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వేలాదిగా భక్తుల ఈ జాతర తరలివస్తారు. దేవాలయంలో కొలువై ఉన్న శివుడు కోరుకున్న కోరికలను తీరుస్తారని భక్తుల ప్రగాఢమైన నమ్మకం.వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు కమిటీ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంగమేశ్వర ప్రసాద్ శర్మ, ధర్మకర్త వేలేటి ఎల్లారెడ్డి, చైర్మన్ పల్లా మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# పది పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
10వ తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహణపై విద్యా, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, తదితర శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పరీక్ష సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం కల్పనకు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈకి సూచించారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి కి సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, కలెక్ట రేట్ ఏవో ఖాజా మొహినుద్దీన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం



**మహాముత్తారం, ఫిబ్రవరి 24(నినాదం):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండ లం ములుగుపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హజరయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పుత్రుడు లక్ష్మి రాజ్ గౌడ్ శ్రీలేఖ వివాహ వేడుకలు జరుగగా ఆ వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, మందల రాజిరెడ్డి, సోమ శాంత కుమార్, మార్క రాము గౌడ్, జాటోత్ రూపా నాయక్, శ్రీపతి బాబు, తెలంగాణ వెంకటేశ్వరరావు, బోడ బాలాజీ, బొబ్బిలి వెంకటయ్య పాల్గొన్నారు.

## జిసిసిలో డైరెక్టర్ పదవులకు ఎన్నిక

**- ఐదు డైరెక్టర్ల గాను రెండు ఏకగ్రీవం**
**- ఎన్నికల అధికారి శైలజ**



**మహాదేవపూర్ ఫిబ్రవరి 24, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గిరిజన ప్రైమరీ కో-ఆపరేటివ్ సొసైటీ ( జిసిసి ) డైరెక్టర్లకు సోమవారం ఎన్నికలు జరిగాయి. మహాదేవపూర్ జిసిసి పరిధిలో ఐదు డైరెక్టర్ పోస్టులకు గాను 9 మంది నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు మహిళ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మరో ముగ్గురు డైరెక్టర్లకు ఏడుగురు బరిలో నిలిచారు. సోమవారం మూడు డైరెక్టర్ల కు గాను జరిగిన ఎన్నికల్లో ఏడుగురు బరిలోనిలోగా కాల్నేని రాములుకు 228, రామినేని వెంకటరాజం 232, పులిసి సమ్మయ్య 148 ఓట్లతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి శైలజ తెలిపారు. మహిళా క్యాటగిరిలో కురుసం బుచ్చక్క, మేకల శంకరమ్మలు ఏకగ్రీవమైనట్లు ఆమె అన్నారు. గడ్డం లచ్చయ్య 99, తూలం శ్రీనివాస్ 142, పెద్దిరాజు 133, బానోత్ కిషన్ నాయక్ 78 ఓట్లు వచ్చాయని, మొత్తం 1086 ఓట్లకు గాను 453 ఓట్లు పోలుకాగా 20 ఓట్లు తిరస్కరించబడ్డాయని ఆమె వివరించారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను ప్రారంభించారు. కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు చేసి రసీదు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల టి.ఎస్.జే.యూ యూనియన్ నిరంతరం పనిచేస్తుందాన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు ఉపయోగించుకోవాలని,జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను పొందాలని సూచించారు. జర్నలిస్ట్ ల హక్కుల సాధనే లక్ష్యంగా అందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే యూనియన్ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి ఉపాధ్యక్షుడు గట్టు రవి టి.ఎస్.జె.యూ సంయుక్త కార్యదర్శి పల్నాటి రాజు కడపాక రవి,కోశాధికారి శేఖర్ నాని,జిల్లా సంయుక్త కార్యదర్శి,బొచ్చు భూపాల్,ఈసి మెంబెర్ కె.దేవేందర్, బొల్లపెల్లి జగన్,మారపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపల్లి లో ఉచిత వైద్య శిబిరం



**మహాదేవపూర్ ఫిబ్రవరి 24, ( నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్నారం సబ్ సెంటర్ పరిధిలోని చంద్రుపల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ సుష్మిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామంలో అవగాహన కల్పించారు. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ జరీనా, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**మహేశ్వరం, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో మైలర్ భాయి తండా కు చెందిన మునావత్ భాన్య కుమారుడు లచ్చిరాం (67) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మునావత్ సాలివీర నాయక్ నాయకులతో కలిసి రూ.10 వేలు వారి కుంటుంబానికి తక్షణ సహాయం గా అందించి సంతాపం తెలియజేశారు.

# మహాశివరాత్రికి రామప్పలో ఏర్పాట్లు పూర్తి

ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. సోమవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు



చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ములుగు, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యుఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఈవో అల్లం రాజకుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రంలో దారుణంగా తయారైందని అన్నారు. ప్రతినిత్యం అనేక రకాల ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలను పాత్రికేయులు సాహసోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దాటవేత ధోరణిని పాలకులు అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని అమలుపరచాలని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖలు చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేకపోతే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతూ కాంట్రిబ్యూషన్ను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇప్పటికే రెండు పర్యాయములు వాయిదా వేయడం జరిగిందని అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అకటేషన్ కార్డులు ఇవ్వాలని పిడబ్ల్యూజేఎఫ్ తరఫున కోరుతున్నామని అన్నారు. పక్క రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు ప్రభుత్వ పెన్షన్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు అవసరమైన ప్రయాణ ఏర్పాట్లను ప్రభుత్వం ఏర్పరచాలని అన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పై నాయకులు కోర్టుకు వెళ్లడం జరిగిందని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఇన్ని స్థలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, నాయకులు జలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకులు భూక్య సునీల్ లు మద్దతు పలికారు. టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘువీర్, సామ బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల వెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్, నాగపురి హరినాథ్ గౌడ్, గాదె సుమన్, పిట్టల శివతేజ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

మంచిర్యాల, ప్రతినిధి : మంచిర్యాల నియోజకవర్గంను సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. పట్టభ ద్రులు ఆత్మీయ సమ్మేళనం లో సీఎం రేవంత్ రెడ్డి సుమారు 40 నిమిషాలు ప్రసంగించారు. దీంతో పట్టభద్రులు సీఎం మాట్లాడుతూ ఉండగానే సభా వేదిక నుంచి వెళ్లిపోయారు. పోలీసులు ఉండాలని ఎంత నచ్చ చెప్పిన వినలేదు.

### సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

మంచిర్యాల నియోజకవర్గంను సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో 11 కోట్లతో మహాప్రస్థానం నిర్మించామని మహాశివరాత్రి రోజున ప్రారంభిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

### 56 వేల ఉద్యోగాలు ఇచ్చాం

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు నైపుణ్యం పెంపొం దించి ఉద్యోగాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. 56వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్స్, బది లీలు చేశామని పేర్కొన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని గెలిపిం చాలని కోరారు.

-మంత్రి, శ్రీధర్ బాబు

### ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని శ్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఆపద్బాంధవుడని కొనియాడారు. పట్ట భద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

- మంత్రి, అనసూయ సీతక్క

### ఆదాయపు పన్ను మినహాయింపు కృషి

సింగరేణి ఉద్యోగులకు ఆదాయపన్ను మిన హాయింపుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు కృషి చేస్తానని పేర్కొన్నారు. సొంత నిధులతో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు 3 లక్షల బీమా అందజేస్తానని పేర్కొన్నారు. వారికి మినిమం బేసిక్ సాలరీ అమల య్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

## భూసేకరణపై గ్రామసభలు...

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా వీరాపూర్ చెరువు విస్తరణ కోసం జాదరావుపేటలో ప్రతిపాదిత 0-11 గుంటల భూమి, వీరాపూర్ లో 22 ఎకరాల 4 గుటల భూసేకరణపై అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతో పాటు, ప్రాజెక్ట్ ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కార చర్యలు తీసుకునే విధంగా సూచనలు అందించారు. ఈ గ్రామసభల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి మయాంక్ సింగ్, కాటారం తహసీల్దార్ నాగరాజు, సంబంధిత అధికారుల బృందంతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మేడారాన్ని సందర్శించిన ఎన్‌హెచ్ఆర్సీ బృందం

ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మలను జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము దంపతులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ దర్శించుకున్నారు. అనంతరం వారి కుమారునికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్ హెచ్ ఆర్ సి తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శ్రీను వారికి స్వాగతం పలికారు. ఆలయ అధికారులు ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, అడ్వకేట్ రాము మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మేడారం జాతర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక రిపోర్టును తయారు చేస్తున్నామని, ఈ విషయంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ప్రత్యేక ఫోకస్ చేశారని తెలిపారు.

## చికిత్స పొందుతు యువకుడు మృతి

మల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్): మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన బద్దం శేఖర్ రెడ్డి (29) అను యువకుడు గత వారం రోజుల క్రితం మహా కుంభమేళకు వెళ్ళగా ప్రమాదవశాత్తు బ్రెయిన్ కు సంబంధించిన వ్యాధితో కాశీలోని ఓ ఆసుపత్రిలో చేరాడు. నాలుగు రోజులు చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. యువకుడు మృతి తో గ్రామంలో శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.



## టెన్త్ విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ

భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్): జిల్లా కలెక్టర్, విద్యాధికారి ఆదేశాలతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 9 ప్రభుత్వ హైస్కూల్లు, కేజీబీవీ, మోడల్ స్కూల్, వంగర గురుకుల విద్యార్థులలో 10వ తరగతి చదువుతున్న 5గురు విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. సోమవారం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో 10 జిపిఎ సాధించే లక్ష్యంతో ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై తరగతులు నిర్వహించారు. ఎంఈఓ సునీతరాణి పర్యవేక్షించారు. సబ్జెక్ట్ నిపుణులు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, విజయ కుమార్, ఆచరిత, శ్రీకాంత్, స్వరూప, శ్రీనివాస్ రెడ్డి, సుమారు 60మంది విద్యార్థులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం /పటాన్ చెరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సోమ వారం ఉదయం కుటుంబ



సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా స్వామి వారి ఆలయంలో తొలి వివాహ పత్రికను అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి వెంకన్న ఆశీస్సులతో పటాన్ చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ కొల్కూరి రామచంద్రా రెడ్డి, సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.